## క్లుప్తంగా

### దానగుణం పెంచుకోవాలి



నిజామాబాద్‌నాగారం: ప్రతి ఒక్కరూ దాన గుణం పెంచుకోవాలని నిజామాబాద్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ బస్వారెడ్డి అన్నారు. తోట రాజశేఖర్ రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. అందులో తోట రాజశేఖర్ 82వ సారి రక్త దానం చేశారు. కార్యక్రమానికి డీసీపీ హాజరై మాట్లాడారు. ఆపదలో ఉన్న వారికి సాయం చేయాలని అన్నారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ బి ఆంజనేయులు, కరిపె రవీందర్, వెంకటకృష్ణ, డాక్టర్ అబ్బాపు రవీందర్, అరుణ్ బాబు, వెంకటేశం, డాక్టర్ రాజేశ్, కేఎల్వీ రమణ, గణేశ్, సత్యనారాయణ, ధర్మేందర్, శ్రీకాంత్, శ్రీనివాస్, సంయొద్దీన్, శిరీష్, సాయి ప్రగతి, శ్రీ ప్రవల్లిక, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

### బజరంగ్‌దళ్‌లో యువకుల చేరిక



నిజామాబాద్ రూరల్: విశ్వహిందు పరిషత్ బజరంగ్‌దళ్‌లో పలువురు యువకులు చేరారు. నగరంలోని ఆదర్శనగర్‌లో ఉన్న కార్యాలయంలో విశ్వహిందు పరిషత్ జిల్లా అధ్యక్షుడు దినేశ్ ఠాకూర్ బజరంగ్‌దళ్‌లో చేరిన వారికి కండువా వేసి ఆహ్వానించారు. చేరిన వారిలో హరీశ్, సచిన్, నితిన్, మనీశ్, రితీశ్, రోహిత్, యువకులు ఉన్నారు. కార్యక్రమంలో గాజుల దయానంద్, రెబ్బ ఆనంద్, దాత్రిక రమేశ్, నాంపల్లి శేఖర్, రాంప్రసాద్ చటర్జీ, సురేశ్, ఎండల సాయి, కార్యకర్తలు పాల్గొన్నారు.

### తాగునీటి సరఫరా లేక అవస్థలు



సిరికొండ: మండల కేంద్రంలోని పదోవార్డులో మిషన్ భగీరథ తాగు నీటి సరఫరా నిలిచిపోవడంతో అవస్థలు పడుతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు. గత పన్నెండు రోజుల నుంచి తాగునీటి సరఫరా లేకపోవడంతో పక్క కాలనీలు, పొలాల నుంచి నీటిని తెచ్చుకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యపై జీపీలో ఫిర్యాదు చేస్తే వారం రోజుల క్రితం మరమ్మతుల కోసం గుంతలు తవ్వి అలాగే వదిలేశారని, మరమ్మతులు చేపట్టలేదని అన్నారు. నీటి సరఫరాను పునరుద్ధరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

### నూతన కార్యవర్గం ఎన్నిక



నిజామాబాద్ అర్బన్: ధర్మ టీచర్స్ యూనియన్ నూతన కార్యవర్గం ఆదివారం ఎన్నికైంది. జిల్లా అధ్యక్షుడిగా గుమ్మడి చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పెద్ది సుదర్శన్, జిల్లా ఉపాధ్యక్షుడిగా గద్దల రమేశ్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలుగా రాజమణి, జిల్లా కార్యదర్శిగా సాయినాథ్ ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా మోహన్, పోషన్న, సెన్సార్ రాజన్న, మోహన్, వినోద్, సుధాకర్, సురేశ్, రాజకుమార్ ఎన్నికయ్యారు. మొత్తం 15 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నట్లు జిల్లా ఉపాధ్యక్షుడు గద్దల రమేశ్ పేర్కొన్నారు.

### పుస్తకావిష్కరణ



నిజామాబాద్ రూరల్: యశస్విని సాహితీ సమితి ఆధ్వర్యంలో నగరంలోని గీత భవన్ లో ప్రముఖ పద్య కవి గణితాచార్యులు డాక్టర్ ఫణీంద్ర రచించిన స్ఫూర్తి భారతీయ పుస్తకావిష్కరణ ఘనంగా జరిగింది. యశస్విని సాహితీ సమితి అధ్యక్షుడు అష్టావధాని, డాక్టర్ ఓం ప్రకాశ్ బోచ్కర్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో అష్టావధాని డాక్టర్ గణపతి అశోక్ శర్మ, తల్లావజ్జల మహేశ్ బాబు, డాక్టర్ కాసర్ల, ఎస్ సాయి ప్రసాద్, గంట్యాల ప్రసాద్, తంగుడిగె శ్రీనివాస్, చింతల శ్రీనివాస్ గుప్తా, పబ్బ మురళి, అరుంధతి, ఇప్పకాయల సుదర్శన్, డాక్టర్ మండలోజు నరసింహస్వామి, నాగుల రాజేందర్, ఎం అరవింద్, చంద్రశేఖర్, వినయ్ కుమార్, చెన్న శంకర్, ఫణీంద్ర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న 'ఇందిరమ్మ' సర్వే

- నగరంలో 66 శాతం పూర్తి
- సెలవుదినాల్లోనూ విధుల్లో ఉద్యోగులు
- సర్వేలో దళారుల చేతివాటం..!







సర్వే చేస్తున్న సిబ్బంది

నిజామాబాద్ సిటీ: జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే వేగంగా కొనసాగుతోంది. సర్వేను ఈనెల 31 లోపు పూర్తిచేయాలని అధికారులకు ఆదేశాలు వచ్చాయి. ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్ల కోసం 3,20,831 మంది దరఖాస్తు చేసుకున్నారు. అందులో నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 57,391 దరఖాస్తులు వచ్చాయి. బల్దియాలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే కోసం సుమారు 200 మందిని నియమించారు. బిల్ కలెక్టర్లు,వార్డు ఆఫీసర్లు,జూనియర్ అసిస్టెంట్లు,ఇతర సిబ్బందిని నియమించారు. ప్రతి ఒక్కరికి మొబైల్ యాప్‌లో 'ఇందిరమ్మ ఇళ్లు' యాప్‌ను డౌన్‌లోడ్ చేయించారు.ప్రతి 500 మందికి ఒకరి చొప్పున నియమించారు. 60 డివిజన్లలో సర్వే సాగుతోంది. డివిజన్‌కు ముగ్గురు చొప్పున సిబ్బందిని, వారిపైన 30 మంది సూపర్‌వైజర్లను నియమించారు.15 రోజులుగా సర్వే వేగంగా సాగుతోంది.మధ్యలో రెండు రోజులు సర్వే మొరాయించింది. దాంతో యాప్‌లో కొన్ని స్వల్ప మార్పులు చేశారు. తిరిగి సర్వే కొనసాగుతోంది. ఇప్పటివరకు 32వేల దరఖాస్తుదారుల వివరాలు సేకరించారు. 66 శాతానికి పైగా సర్వే పూర్తయినట్లు కమిషనర్ దిలీప్ తెలిపారు.

**క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్న కమిషనర్**

నగరంలోని 60 డివిజన్లలో జరుగుతున్న సర్వేను సూపర్‌వైజర్లు పరిశీలిస్తున్నారు. ప్రతి రోజు మున్సిపల్ కమిషనర్ ఎస్ దిలీప్‌కుమార్, అడిషనల్ కమిషనర్ ఎస్ శంకర్ క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. సర్వేపై నిర్లక్ష్యంగా ఉన్నవారిపై చర్యలు తీసుకుంటున్నారు.

**దోచుకుంటున్న దళారులు..**

ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో కొందరు స్థానిక నేతలు దళారుల అవతారం ఎత్తారు. నగరంలోని మైనారిటీ ఏరియాలతో పాటు శ్రామికవాడల్లోని పేదలకు ఇళ్ల ఆశ చూపి వారి నుంచి అందినకాడికి దోచుకుంటున్నారు. నాగారం, పలు డివిజన్లలో చోటామోటా నాయకులు అమాయకుల వద్ద రూ.4 వేల నుంచి రూ.20 వేల వరకు వసూలు చేస్తున్నట్లు తెలిసింది. లబ్ధిదారులు మోసపోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి. దరఖాస్తుదారులను అప్రమత్తం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

**నెలాఖరులోగా పూర్తి చేయాలని..**

ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో కేవలం ప్రభుత్వ ఉద్యోగులను మాత్రమే నియమించారు. బల్దియా పరిధిలో దాదాపు 200 మంది సిబ్బంది సర్వేలో ఉన్నారు. సర్వే ప్రారంభమై 15 రోజులు గడిచింది. సర్వేను ఎట్టిపరిస్థితుల్లో ఈ నెలాఖరులోగా పూర్తిచేయాలన్న సంకల్పంతో అధికారులు ఉన్నారు. దీంతో ఉద్యోగులు సెలవు దినాల్లో, ఆదివారాలు, పండుగ రోజుల్లో సైతం సర్వే నిర్వహిస్తున్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 8 గంటల వరకు సర్వే చేస్తున్నట్లు సిబ్బంది తెలిపారు.

**క్షేత్రస్థాయిలో తనిఖీ చేస్తున్నా..**

బల్దియా పరిధిలో సర్వే వేగంగా సాగుతోంది. సెలవు దినాల్లో సైతం సిబ్బంది సర్వే చేస్తున్నారు. గడువులోగా సర్వే పూర్తవుతుంది. క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేస్తున్నాను.

– దిలీప్‌కుమార్, కమిషనర్



బాబన్‌షాహీపహడ్ వద్ద సర్వేను పర్యవేక్షిస్తున్న సూపర్‌వైజర్ రమేశ్



ఫులాంగ్ ఏరియాలో సర్వేను పర్యవేక్షిస్తున్న కమిషనర్ దిలీప్

# ఎమ్మెల్సీ కవితకు ఘనస్వాగతం





డిచ్‌పల్లిలో కార్యకర్తలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్సీ కవిత, ఇందల్వాయిలో..

డిచ్‌పల్లి/ ఇందల్వాయి: మద్యం కేసులో బెయిల్ పొందిన అనంతరం తొలిసారిగా జిల్లాకు వచ్చిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు డిచ్‌పల్లిలో ఘన స్వాగతం లభించింది. డిచ్‌పల్లి నాగ్‌పూర్ గేటు సమీపంలోని కృష్ణప్రియ దాబా వద్ద బీఆర్‌ఎస్ నాయకులు కవితకు ఘన స్వాగతం పలికారు. భారీ గజమాలతో సత్కరించారు. మహిళలు కవితకు మంగళహారతులతో స్వాగతం పలికి నుదుట కుంకుమ తిలకం దిద్దారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన కార్యకర్తలకు అభివాదం చేస్తూ కవిత జిల్లా కేంద్రానికి తరలి వెళ్లారు. ఆమె వెంట రాజ్యసభ సభ్యులు కేఆర్ సురేశ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ ఎమ్మెల్సీ వి గంగాధర్ గౌడ్, రాష్ట్ర నాయకులు పాతంగల్ కిషన్‌రావు, ఆయేషా ఫాతిమా ఉన్నారు. డిచ్‌పల్లిలో స్వాగతం పలికిన వారిలో జెడ్పీ మాజీ చైర్మన్ విఠల్ రావు, బాజిరెడ్డి జగన్, శక్కరికొండ కృష్ణ, నల్లవెల్లి సాయిలు, నీరడి పద్మారావు, ఓడ్డెం నర్సయ్య, దాసరి లక్ష్మీనర్సయ్య, కుంచాల రాజు, నట్ట భోజన్న, దీకొండ శ్రీనివాస్, మొచ్చ శ్రీనివాస్, శ్రీకాంత్, యూసుఫ్, సంజయ్, అజయ్, ప్రమోద్, సతీశ్ రెడ్డి తదితరులు ఉన్నారు. ఇందల్వాయి టోల్‌ప్లాజా వద్ద ఎమ్మెల్సీ కవితకు పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. స్వాగతం పలికిన వారిలో మాజీ ఎంపీపీ రమేశ్ నాయక్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చెలివెరి దాసు, నాయకులు కుమార్, రఘు, మల్లాపూర్ రాము, అంజయ్య తదితరులు ఉన్నారు.

## చలో నల్గొండను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న నాయకులు

నిజామాబాద్ సిటీ: అణగారిన వర్గాల అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారం కోసం గత వందేళ్లుగా సీపీఐ అలుపెరగని పోరాటం చేస్తోందని సీపీఐ నగర కార్యదర్శి ఓమయ్య అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కోసం సీపీఐ పోరాడిందని అన్నారు. కార్మిక వర్గాన్ని, మహిళలను, విద్యార్థులను, యువకులను ఐక్యం చేసి అన్ని చట్టాలను సాధించిన పార్టీ సీపీఐ అన్నారు. పార్టీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నల్గొండలో నిర్వహించే బహిరంగ సభకు పార్టీ నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో అలీ ఇమ్రాన్, సఖి సురేశ్, కె. గంగాధర్, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులకు బహుజన టీచర్స్ మద్దతు



ఉద్యోగులకు మద్దతు పలుకుతున్న బహుజన టీచర్స్ అసోసియేషన్ సభ్యులు

నిజామాబాద్‌అర్బన్: సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మెకు బహుజన టీచర్స్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా బీటీఏ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామినాయక్ మాట్లాడుతూ.. ప్రభుత్వం సమగ్ర శిక్షా ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. నాయకులు సంతోష్ నాయక్, బియ్యా సాగర్, ప్రకాశ్ పవార్, సయ్యద్ యూసుఫ్, భీముడు, యాకుబ్ అలీ, రాజు, విజయ్, ప్రసాద్, గంగామణి, భూపేందర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో పశువైద్యశాలలు



పగిలిన గోడలతో సిర్నాపల్లి పశు వైద్యశాల



శిథిలావస్థకు చేరిన ఇందల్వాయి పశు వైద్యశాల

- ఇబ్బందుల్లో పశుపోషకులు
- పట్టించుకోని అధికారులు

ఇందల్వాయి: మండలంలోని సిర్నాపల్లి, ఇందల్వాయి గ్రామాల్లో ఉన్న పశువైద్యశాలలు పూర్తిగా శిథిలావస్థకు చేరాయి. దీంతో సంబంధిత అధికారులు అందుబాటులో ఉంటూ విధులు నిర్వహించేందుకు భయపడుతున్నారు. స్థానిక ప్రజలు ఏళ్ల తరబడి అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ సమస్యను పరిష్కరించాలని తిరుగుతున్నా నూతన భవనాలకు నిధులు మంజూరు కావడం లేదు. అసలే పశువైద్య సేవలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఈ తరుణంలో పశువైద్యశాలల పునరుద్ధరణ జరగకపోతే పశు పోషకులు తగ్గి పాడి పశువులు, మూగ జీవాల సంఖ్య తగ్గిపోయే ప్రమాదం ఉంది. ఇకనైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని పశు పోషకులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ఆధ్యాత్మికం

### శబరిమలైకి తరలిన స్వాములు



సిరికొండ: మండలంలోని గడ్కోల్ గ్రామానికి చెందిన అయ్యప్ప స్వాములు శబరిమలైకి ఆదివారం బయలుదేరి వెళ్లారు. స్థానిక హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఇరుముడులు ధరించి వెళ్లారు. గురుస్వామి అర్గుల రాజేశ్వర్ ఆధ్వర్యంలో మాలధారులు ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. రాజేశ్వర్, వెంకటి, శ్రీనివాస్, నాగేశ్, రమేశ్, అనిల్, ప్రసాద్, భానుచందర్, సంతోష్ ఉన్నారు.

### వైభవంగా శివపార్వతుల కల్యాణం



నిజామాబాద్ రూరల్: మాస శివరాత్రిని పురస్కరించుకొని ఆదివారం నగరంలోని శంభులింగేశ్వరాలయంలో శివపార్వతుల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం ప్రత్యేక అభిషేకాలు, అలంకరణ,నైవేద్యాలు సమర్పించారు. కార్యక్రమంలో జిల్లా దేవాదాయ శాఖ ఇన్‌చార్జి కమిషనర్ శ్రీరాంరవీందర్, అర్చకులు,భక్తులు పాల్గొన్నారు.

### వైభవంగా పాలమల్లయ్య ఉత్సవాలు



సిరికొండ: మండలంలోని కొండూర్‌లో పాలమల్లయ్య ఆలయంలో వార్షిక ఉత్సవాలను ఆదివారం వైభవంగా నిర్వహించారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి స్వామి వారికి సమర్పించారు. ఆలయంలో పట్నాలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. అగ్ని గుండంలో నుంచి భక్తులు తడిబట్టలతో నడిచి పూజల్లో పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం చేశారు.

## టీఎస్‌యూటీఎఫ్ మహాసభల్లో జిల్లా నాయకులు

నిజామాబాద్ అర్బన్: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) రాష్ట్ర మహాసభలు నల్గొండ జిల్లా కేంద్రంలో ఈనెల 28నుంచి30 వరకు జరుగుతున్న నేపథ్యంలో జిల్లా నాయకులు ప్రతినిధులుగా పాల్గొని ఉపాధ్యాయుల సమస్యలపై మాట్లాడారు. 317 జీవోను రద్దు చేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో సత్యానంద్, రమేశ్, గంగాధర్, మల్లేశ్, రాజారాం,సాయన్న, గంగాధర్, ఆనంద్, భూమేశ్వర్,రాజు తదితరులు పాల్గొన్నారు.

### మాంసం ధరలు

| | | | |
|---|---|---|---|
| చికెన్ | ధరలు (కిలోకు) | డ్రెస్డ్ | 180 |
| | | లైవ్ | 140 |
| స్కిన్‌లెస్ | 220 | మటన్ | 800 |

### బంగారం ధరలు (10గ్రాములు)

| | | | |
|---|---|---|---|
| 24 క్యారెట్స్ | 79,300 | వెండి(కిలో) | 93,500 |
| 22 క్యారెట్స్ | 73,800 | | |

– నిజామాబాద్ బిజినెస్

### కూరగాయల ధరలు(రూ.)

| | హోల్‌సేల్ | రిటైల్ | | హోల్‌సేల్ | రిటైల్ |
|---|---|---|---|---|---|
| టమాట | 6 | 10 | గాజరుగడ్డ | 40 | 60 |
| బెండకాయ | 30 | 50 | పచ్చిమిర్చి | 40 | 60 |
| బీరకాయ | 30 | 50 | దోసకాయ | 30 | 50 |
| దొండకాయ | 40 | 60 | ఆలుగడ్డ | 30 | 50 |
| బీర్నిసుకాయ | 40 | 60 | గోబిగడ్డ | 20 | 40 |
| కాకరకాయ | 40 | 60 | గోబిపువ్వు | 20 | 40 |
| వంకాయ | 30 | 50 | బీట్‌రూట్ | 30 | 50 |
| పాలకూర | 10 | 20 | కరివేపాకు | 50 | 70 |
| మెంతికూర | 30 | 50 | చామగడ్డ | 30 | 50 |
| కొత్తిమీర | 20 | 40 | గోరుచిక్కుడు | 30 | 50 |
| పుదీనా | 40 | 60 | చిక్కుడుకాయ | 30 | 50 |
| క్యాప్సికం | 40 | 60 | | | |

– సుభాష్‌నగర్

### వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



**ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)**

| | |
|---|---|
| స్క్రీన్-1 | మార్క్స్ ( తెలుగు)-10.40,1.30<br>శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్ -4.30<br>పుష్ప-2(తెలుగు)-7.00<br>బేబీజాన్(హిందీ)-10.40 |
| స్క్రీన్-2 | బేబీజాన్(హిందీ)-1.00<br>పుష్ప-2(తెలుగు)-4.00<br>యుఐ(తెలుగు)-7.40<br>మార్క్స్(తెలుగు)-10.20 |
| స్క్రీన్-3 | ముఫాసా(తెలుగు)3డీ-11.00, 5.00,7.30<br>పుష్ప-2(తెలుగు)-1.20,10.00 |

**పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)**

| | |
|---|---|
| స్క్రీన్-1 | పుష్ప-2(తెలుగు)-11.10,3.15<br>మార్క్స్(తెలుగు)-7.20<br>ముఫాసా(3డీ ఇంగ్లీష్)-10.15 |
| స్క్రీన్-2 | ముఫాసా(3డీ తెలుగు)-10.30, 1.20,7.30 బరోజ్-3డీ -4.10<br>పుష్ప-2 (హిందీ)-10.20 |
| స్క్రీన్-3 | బేబీజాన్(హిందీ)-11.00,10.40<br>పుష్ప-2(హిందీ)-2.30,6.35 |
| స్క్రీన్ -4 | మార్క్స్(తెలుగు)-10.30,10.50<br>డ్రింకర్ సాయి(తెలుగు)-1.25<br>శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్ -4.35<br>బేబీజాన్(హిందీ)-7.20 |
| లలితామహల్ | యుఐ(తెలుగు)-11.15, 2.15<br>విడుదల పార్ట్-2(తెలుగు)-6.15,9.15 |
| దేవి | ముఫాసా(2డీ తెలుగు) |
| నటరాజ్ | మార్క్స్(తెలుగు) |
| విజయ్ | పుష్ప-2 (తెలుగు) |



1999-2000 బ్యాచ్ మోడ్రన్ స్కూల్ విద్యార్థులు

## అ'పూర్వ' సమ్మేళనాలు

నిజామాబాద్ అర్బన్: నగరంలోని ఖలీల్‌వాడిలో ఉన్న మోడ్రన్ పబ్లిక్ స్కూల్‌కు చెందిన 1999–2000 పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సుమారు 150 మంది పూర్వ విద్యార్థులు 24 ఏళ్ల తర్వాత ఒకే చోట కలవడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం తార మాట్లాడుతూ.. బాల్యమిత్రులు ఇంత కాలం తర్వాత కలుసుకోవడం ఆనందదాయకమని అన్నారు. ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డ విద్యార్థులను చూసి అభినందించారు. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. తమ చిన్ననాటి అనుభూతులను స్మరించుకున్నారు. తదనంతరం ఆటపాటలతో ఆనందోత్సాహాల మధ్య గడిపారు.అనంతరం గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మురళి, సాయిబాబా, బలవంతరావు, సాయిప్రసాద్, శకుంతల, విమల, అన్నపూర్ణ, పశుపతి రావు, శ్రీనివాస్, సురేందర్ రావు, శర్మ, చిత్ర, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

**వివేకానంద ఉన్నత పాఠశాలలో**

నగరంలోని వివేకానంద ఉన్నత పాఠశాలలో 2002–03కు చెందిన పదోతరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. నాటి మిత్రులు అందరూ ఒకేచోట కలవడంపై సంతోషం వ్యక్తం చేశారు. గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధాన ఆచార్యులు రవికాంత్, రమాదేవి హరిదాస్, సందీప్, మాధవరావు, కిషన్, శ్రీనివాస్ డి శ్రీనివాస్ విజయ్, సతీశ్ రఘువీర్, చింతాలశ్రీనివాస్ గుప్తా, రాజేశ్, శ్రీధర్, రాజ కళా ఉష, అనురాధ, నివేదిత, సునంద, పూర్వ విద్యార్థులు ఆర్మూర్ శ్రావణ్, విష్ణు, మఠం శ్రావణ్, శామల, శివ, శ్రీధర్, శ్రావణ్ యాదవ్, గౌతమ్ గౌడ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



2002-03 బ్యాచ్ వివేకానంద విద్యార్థులు

**కాలూర్‌లో..**



2003-04 జెడ్పీహెచ్ఎస్ కాలూర్ విద్యార్థులు

నిజామాబాద్ రూరల్: రూరల్ మండలంలోని జెడ్పీహెచ్ఎస్ కాలూర్‌కు చెందిన 2003–04 పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. గురువులను ఘనంగా సన్మానించారు.

### ఉచిత వైద్య శిబిరం



నిజామాబాద్ రూరల్: నగరంలోని సన్‌రైజ్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆర్యనగర్‌లోని అభయ వీరహనుమాన్ మందిర కమిటీ హాల్‌లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రముఖ ఫిజీషియన్ చరణ్, ఆస్పత్రి సిబ్బంది సుమారు 200 మందికి చికిత్సలు చేశారు. ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు, ఆర్యనగర్ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

### ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి



నిజామాబాద్ రూరల్: ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి అని జెడ్పీ ఇన్‌చార్జి సీఈవో సాయాగౌడ్ అన్నారు. రూరల్ ఎంపీడీవో సుబ్రహ్మణ్యం ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని జెడ్పీ సమావేశ మందిరంలో ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. సుమారు 30 ఏళ్లుగా వివిధ పదవుల్లో సుబ్రహ్మణ్యం ప్రజలకు సేవలందించారని కొనియాడారు. కార్యక్రమంలో ఉపముఖ్య కార్యనిర్వాహణాధికారి సాయన్న, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఎంఈవోలు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

### మహాసభలను విజయవంతం చేయాలి

నిజామాబాద్ సిటీ: సీపీఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు కోరారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు గంగాధరప్ప, పెద్ది వెంకట్ రాములు, నూర్జహాన్, సుజాత పాల్గొన్నారు.